విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 18, జూన్ 2023

అక్రమ ఇసుక మట్టి రవాణా చేస్తున్న వారిపైన క్రిమినల్ కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర - మహానంది : మండలంలోని గోపవరం. గాజులపల్లె.ఐలూరుగ్రామాలలో అక్రమంగా అవినీతి అధికారులతో కుమ్మక్కై ఇసుక ఎర్ర మట్టి అక్రమ రవాణాను చేస్తున్న వారిపైన క్రిమినల్ కేసు నమోదు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగ నాయుడు. జిల్లా సహయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్‌లు డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ మహానంది మండల సమితి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం జూనియర్ అసిస్టెంట్ నాయుడుకు డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమం సీపీఐ మండల కార్యదర్శి వీరప్ప అధ్యక్షత వహించగా. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మోటారాముడు. జిల్లా సమితి సభ్యులు. ఆర్ సామెలు.ఎ.సుబ్బరాయుడు. జి సోమన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో అక్రమంగా ఇసుక. ఎర్ర మట్టి. అధికార పార్టీ నాయకులు ట్రాక్టర్లు ,జెసిబిలు పెట్టి అక్రమంగా ఎర్ర మట్టి ఇసుకను చెరువులను నుండి తరలిస్తున్న రెవెన్యూ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. నంద్యాల జిల్లా కలెక్టర్ ఎన్నోసార్లు రెవెన్యూ అధికారులకు హితువు తెలియజేసిన లెక్క లేకుండా అధికార పార్టీ నాయకులకు ఒకపక్క రెవిన్యూ అధికారులు మరోపక్క పోలీస్ అధికారులు అండ ఉండడంవల్ల వారి అక్రమంగా ఎర్ర మట్టి తరలిస్తున్న వారికే సపోర్ట్ చేస్తున్నారని ఇప్పటికైనా గాని ఇలాంటి అక్రమాలు నిర్వహిస్తున్న వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని లేనిపక్షంలో సీపీఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు.పాల్గొన్నారు.

కాలనీలో గృహాల పరిశీలన

విశాలాంధ్ర - బండి ఆత్మకూరు : మండల కేంద్రంలోని జగనన్న కాలనీలో ఇల్లు నిర్మాణాలు పరిశీలించిన హౌసింగ్ పీడీ భాస్కర్ నాయుడు అనంతరం అధికారులతో మాట్లాడుతూ ఆర్ సి లెవెల్ ఉన్న వాటిని కంప్లీట్ చేయాలని అధికారులకు ఆదేశించారు లబ్ధిదారులతో మాట్లాడుతూ మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగారు లబ్ధిదారులు సురేంద్ర మాట్లాడుతూ ఇల్లు నిర్మించడానికి నీటి సమస్య. కరెంటు సమస్య ఉందని చెప్పారు పిడి భాస్కర్ నాయుడు నీటి సమస్య లేకుండా త్వరగా చేయాలని మండల స్థాయి అధికారులకు ఆదేశించారు. ఎంపీడీ వో వాసుదేవ గుప్తా. హౌసింగ్ ఏఈ సుంకి రెడ్డి. ఇంజనీరింగ్ అసిస్టెం ట్లు వర్క్ ఇన్స్పెక్టర్లు మాజీ సర్పంచ్ వైసీపీ నాయకురాలు రాజం రెడ్డిసుజాతమ్మ. పాల్గొన్నారు.

విత్తన దుకాణాల తనిఖీ

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : మండలంలోని విత్తన దుకాణాలను మండల వ్యవసాయ అధికారి విష్ణు వర్ధన్ రెడ్డి తనిఖీ చేసి, విత్తన నిల్వలను, స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించడం జరిగింది. మాట్లాడుతూ అనుమతి ఉన్న కంపెనీల విత్తనాలను మాత్రమే విక్రయించాలని, రైతులకు తప్పనిసరిగా బిల్లును ఇవ్వాలని తెలిపారు. బిల్లుపై తప్పనిసరిగా విత్తన వివరాలు, లాట్ నెంబర్ తదితర వివరాలు నమోదు చేయాలని తెలిపారు.అనుమతి లేని కంపెనీల విత్తనాలను అమ్మినా, గ్రామాలలో అనధికారికంగా విత్తనా లను విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు కూడా లైసెన్స్ కలిగి ఉన్న విత్తన దుకాణాల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని తెలిపారు. గ్రామాలలో ఎవరైనా అనధికారికంగా విత్తనాలు కాని, రసాయ న ఎరువులు కాని, పురుగుమందులు విక్రయించినయెడల తహసీల్దార్ 83339 88972,మండల వ్యవసాయ అధికారి 833105 7465, సబ్ ఇన్స్పెక్టర్ 9121101182ఈ నెంబర్లకు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

భూ వివరాలు సేకరణ

విశాలాంధ్ర - డోన్ రూరల్ : భూ బాధితులకు సత్వర న్యాయం చేస్తామని రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటరెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వెంకటరెడ్డి మాట్లాడుతూ డోన్ నుండి బేతంచర్ల వరకు జాతీరహదారి కొరకు భూ వివరాలను సేకరించి బాధితులకు ఎటువంటి అన్యాయం జరగకుండా చూడాలని వీఆర్వోలను ఆదేశించారు.భూ సర్వే నిర్వహించి ఎటువంటి తప్పులు లేకుండాభూసేకరణలో అటవీ భూములను రైల్వే భూములను వ్యక్తులకు సంబంధించిన భూములను గుర్తించి త్వరతగతిన వాటి వివరాలను ప్రభుత్వానికి అందజేయాలని ఆయన అన్నారు.డోన్‌తహసిల్దార్‌విద్యాసాగర్, బేతంచర్ల తహసిల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి,రెవెన్యూసిబ్బందిఆయాగ్రామవీఆర్వోలు పాల్గొన్నారు.

నారాయణ స్కూల్ బస్ సీజ్

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : పట్టణంలోని నారాయణ పాఠశాల బస్సును ట్రాన్స్ పోర్ట్ అధికారులు సీజ్ చేయడంతో కలకలం రేపుతోంది. ఫిట్నెస్ మరియు పర్మిట్ లేకుండా రుద్రవరం గ్రామం నుండి బేతంచర్లకు విద్యార్థులను తరలిస్తున్న సమయంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ఎంవిఐ క్రాంతి కుమార్ శనివారం శ్రీ నారాయణ స్కూల్ బస్సు కు ఫిట్నెస్ మరియు పర్మిట్ లేవని గుర్తించి ఆ బస్సును సీజ్ చేసి, పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఎంవిఐ క్రాంతి కుమార్ అన్ని పాఠశాలలు, కళాశాలల వాహనాలు తప్పనిసరిగా సరైన ధ్రువపత్రాలతో విద్యార్థులను తరలించాలని లేనిచో వారి వాహనాలను సీజ్ చేసి ఫైన్ వేయడం జరుగుతుందని తెలపడంతో తక్కిన పాఠశాలలు,కళాశాలల యాజమాన్యం బెంబేలెత్తిపోవడం గమనార్హం.

పొలం అమ్మి తిరగ బడ్డ రైతు పై స్టేషన్‌లో ఫిర్యాదు

విశాలాంధ్ర - వెలుగోడు : స్థానిక పట్టణానికి చెందిన జంగం రెడ్డి సూర్యనారాయణ రెడ్డి అనే రైతు వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద గల పొలంను ఏడేళ్ల క్రితం అమ్మి, పొలం కు విలువ రావడంతో దురాశ కలిగి తిరగ బడ్డాడని తెలుగు రవికుమార్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు శనివారం విలేకర్ల సమావేశంలో తెలిపారు. వెలుగోడు రెవెన్యూకు చెందిన 1957/3 సర్వే నెంబర్‌లో 2-60సెంట్లు, మరొక సర్వే నెంబర్ 1958లో 1-79సెంట్లు మరియు ఇదే సర్వే నెంబర్ లో 1-96 సెంట్లు , మొత్తం 6-35 సెంట్ల వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింది పొలమును తెలుగు రవి కుమార్ అనే రైతు ఐదేళ్ల కౌలుకు తీసుకోని ,.తర్వాత భూమి యజమాని నుంచి 2016 సెప్టెంబర్ 20 తేదీన తెలుగు రవి కుమార్ కొని సాగు లోఉన్నాడు. 2017 జులై 29 పూర్తి పైకం చెల్లించి స్వాధీనం చేసుకున్నారు.కానీ రైతు సూర్య నారాయణరెడ్డి కి అమ్మిన పొలం పై ఆశ చావక దురాశ పుట్టి గత నెల మే 28 న పొలం వద్దకు వెళ్లి గడ్డి కాలుస్తుండగా , భూమి కొన్న రైతు రవి కుమార్ మాకు పొలం అమ్మి ,మళ్ళీ ఎందుకొచ్చావని అడగగా , నేనెవరికి అమ్మలేదని ఘర్షణ పడ్డారు.ఈ విషయం పై పోలీస్ స్టేషన్ కు ఇరు వర్గాల వారు వెళ్లగా ,.స్థానిక ఎస్.ఐ జగన్ మోహన్ రెడ్డి ఇరు వర్గాల వారిని ఘర్షణ పడొద్దని మందలించి పంపారు.ఎస్.ఐ పొలం ఇప్పించలేదని కక్ష పెంచుకొని, రైతు సూర్యనారాయణ రెడ్డిని మేము దాడి చేశామని, ఎస్ఐస్టేషన్‌లో తన్ని రివాల్వర్ తో బెదిరించినట్లు తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని తెలుగు రవి కుమార్ వెలుగోడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. రైతు సూర్యనారాయణ రెడ్డి గతంలో తన అన్నకు ఇలాగే చేసాడని, వీధిలో పిల్లలను కొట్టేవాడని స్థానిక ప్రజలు చెప్పారు.



రసాభాసగా మారిన ప్రజాభిప్రాయ సేకరణ

విశాలాంధ్ర - అవుకు : అవుకు మండలంలోని సుంకేసుల గ్రామంలో మైనింగ్లీసుల పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం రసాభాసగా సాగింది. శనివారం జరిగిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో ఇరు వర్గాల ఫిర్యాదులతో ఉద్రిక్త పరిస్థితుల మధ్య భారీ పోలీసు బందోబస్తుతో అధికారులు సమావేశం నిర్వహించారు. కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ మైనింగ్ భూమి సర్వే నెంబరు 333/3 మరియు 333/2ఏ లో సుమారు 5 ఎకరాల పైగా ప్రభుత్వ భూమిని మైనింగ్ లీజుకు పొందేందుకు గ్రామ మాజీ సర్పంచ్ చిలకల నారాయణరెడ్డి మైనింగ్ అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య, ఎన్విరాన్మెంటల్ రీజినల్ ఇంజనీర్ మణి ప్రసాద్ ఆధ్వర్యంలో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించారు. గత 30 సంవత్సరాల నుండి ఇదే సర్వేనెంబర్ లోని ప్రభుత్వ మైనింగ్ భూముల్లో మధ్యతరగతి కుటుంబాలకు చెందిన చీకటి రాముడు, కంభం సుబ్రహ్మణ్యం, తెలుగు శ్రీనివాసులు, చిన్న వెంకటేశ్వర్లు, చిన్న సుబ్బయ్య, కైపా వెంకట్రామిరెడ్డి కుటుంబాలకు చెందిన వారు నాపరాతి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని అలాంటి మైనింగ్ భూమిని ఒకే వ్యక్తికి లీజుకు ఎలా ఇస్తారు అని గ్రామ ఉపసర్పంచ్ పార్థసారథి రెడ్డి అధికారులకు ఫిర్యాదు చేశారు. కొంతకాల క్రితం కోర్టులో పిటిషన్ వేయడంతో ఈ మైనింగ్ భూముల వ్యవహారం ప్రస్తుతం కోర్టులో ఉందని అలాంటప్పుడు సమంజసం కాదు అని అధికారులకు తెలిపారు. గ్రామానికి చెందిన చీకటి రాముడు మాట్లాడుతూ పేదల కడుపులు కొట్టి పెద్దలకు పంచే కార్యక్రమాన్ని ఎట్టి పరిస్థితులను మైనింగ్ లీజుకు మంజూరు చేయరాదు అని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయస్థానం పరిధిలో విభాగంగా ఉన్న మైనింగ్ భూములకు సంబంధించి ఏ విధంగా ప్రజాభిప్రాయ సేకరణ చేస్తారంటూ గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.సర్పంచ్ వెంకట ప్రభావతి, ఎంపీటీసీ మేకల రాధమ్మ, పర్యావరణ కార్యవర్గ సభ్యులు, మాజీ సర్పంచ్ చిలుకల రామచంద్రారెడ్డి, ఆర్ఐ వెంగల్ రెడ్డి, గిరిజన సమాఖ్య నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాలింగ్ రాముడు తదితరులు పాల్గొన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బనగానపల్లి సిఐ తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో అవుకు ఎస్సైనరేంద్ర, నందివర్గం ఎస్ఐ రామాంజనేయరెడ్డి మరియు సుమారు 60 మంది పోలీసులతో భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు.

ఆణిముత్యానికి ఆదర్శ పాఠశాల విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - రుద్రవరం : మండల కేంద్రంలోని తువ్వ పల్లె తిప్పపై ఉన్న మోడల్ పాఠశాల నుండి ఆణిముత్యం పథకానికి విద్యార్థి ఎంపికైనట్లు పాఠ శాల ప్రిన్సిపల్ నాగేశ్వం రావు తెలిపారు. పాఠశాల లో ఇంటర్ చదువుతున్న ప్రవీణ్ అనే విద్యార్థి 927 మార్కులు సాధించడ ంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆణిముత్యాలు పథకానికి నియోజకవర్గ స్థాయిలో ఎంపిక కావడం జరిగింది. శనివారం ఆళ్లగడ్డ ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గంగుల బ్రిజెంద్ర రెడ్డి హాజర య్యారు. పాఠశాలలో ఇంటర్ విద్యను అభ్యసిస్తూ 927మార్కులు సాధించిన ప్రవీణ్‌కు 15వేల రూపాయలు నగదు తో పాటు సర్టిఫికెట్ ను అందజేశారు. విద్యార్థిని ఇన్చార్జి ప్రిన్సిపల్ సురేష్ కుమార్‌ను తల్లిదండ్రులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. జగనన్న ఆణిముత్యాలు పథకానికి ఎంపికైన విద్యార్థి ప్రవీణ్‌ను కళాశాల సిబ్బంది ప్రశంసించారు.

న్యాయం కోసం పోలీస్ స్టేషన్ ముందు యువతి ధర్నా

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : మండల పరిధిలోని గోర్లగుట్ట గ్రామాని కి చెందిన యువతి ప్రేమిం చిన యువకుడు అన్యాయం చేశాడని తమ కుటుంబ సభ్యులతో కలిసి పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించింది. వివరాలలోకి వెళితే గ్రామానికి చెందిన జి.నా రాయణ,నాగవేణి దంపతుల కూతురు విజయలక్ష్మి, అదే గ్రామానికి చెందిన ఓ.మనో హర్ అనే యువకుడు కలిసి గత కొంతకాలంగా ప్రేమించు కుంటున్నారు. విష యం కుటుంబ సభ్యులకు తెలియడంతో యువతి విజయ లక్ష్మి పెళ్లి చేసుకోవాలని మనోహర్ అతని కుటుంబ సభ్యులను కోరింది. ప్రేమించిన యువకుడు మోసం చేస్తున్నాడని గ్రహించిన యువతి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది.పోలీసులు యువ కుడిని తీసుకొచ్చేలోపే అతను బంధువులు అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడని తెలిసిన యువతి న్యాయం కోసం పోలీసు స్టేషన్ ముందు ధర్నా నిర్వహించిం ది. వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఇద్దరు పెద్దమనుషుల అండతోనే పెళ్ళి చేసుకున్నాడని, తమకి పోలీసులు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇదే విషయాన్ని ఎస్సై శివ శంకర్ నాయక్‌ను వివరణ కోరగా బాధితురాలు కంప్లైంట్ రాసి ఇస్తే,నిందితుపై కేసు చేస్తామన్నారు.

గృహ నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలి

విశాలాంధ్ర - మిడుతూరు : జగనన్న కాలనీలో ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులు త్వరగా గృహ నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని నియోజవర్గ ప్రత్యేకఅధికారి రఘురాం లబ్ధిదారులకు తెలిపారు. శనివారం హౌసింగ్ డే సందర్భంగా మండలంలోని సుంకేసుల గ్రామంలోని జగనన్న కాలనీని నియోజకవర్గ ప్రత్యేక అధికారి రఘురాం , ఎంపీడీఓ జీ. నాగ శేషాచల రెడ్డి , తహశీల్దార్ ఎస్ .ప్రకాష్ బాబు మరియు ఇంచార్జి హౌసింగ్ ఏఈ జె.రమేష్ తదితరులు సందర్శించారు. నియోజవర్గ ప్రత్యేక అధికారి హెచ్. రఘురాంలబ్ధిలరులతో మాట్లాడుతూ 3 రోజుల్లో బిల్స్ పడుతున్నాయని, త్వరగా గృహనిర్మాణాలు పూర్తి చేసుకోవా లని, ఆర్థిక సహాయం కోసం పొదుపు సంఘాల ద్వారా రుణ సౌకర్యం వినియోగించుకోవాలని సూచించా రు. ఎంపీడీఓ జి. నాగ శేషాచలరెడ్డి మాట్లాడుతూ జగనన్న కాలనీలలో ఎక్క డ ఏ సమస్య ఉన్నా వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటు న్నామని, లబ్ధిదారులు జులై నెల లోగా ఇల్లు పూర్తి చేసుకుని విద్యుత్ మీటర్లు ఉచితంగా పొందాలని సూచించారు. తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న లబ్ధిదారులు భాగస్వామ్యులై ఇల్లు త్వరగా పూర్తి చేసుకోవాలని కోరారు. హౌసింగ్ ఇంచార్జి ఏఈ జె. రమేష్ మాట్లాడుతూ మండలంలో నవంత్నాలు పేదలందరిని ఇల్లు పిఎంఏ వై పథకాల ద్వారా ఇల్లు మంజూరు అయి ఇంటి నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదా రులకి ఎక్కడా కూడా బిల్ పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు 3 లేదా 4 రోజులలో ప్రభుత్వం జమచేస్తుందని, ఆలస్యం చేయకుండా ఇంటి నిర్మాణా లు పూర్తి చేసుకుంటే ఎటువంటి ఇబ్బందులు లేకుండా వెంటనే బిల్లులు పొందవచ్చని తెలిపారు. .కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఘురాం, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శాంతరాజు, వాలేంటీర్లు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

జి 20 సమావేశాలో భారత్ క్రియాశీలకంగా వ్యవహరిస్తుంది

విశాలాంధ్ర - బనగానపల్లి : జీ20 సమావేశాల్లో భారతదేశం క్రియాశీలకంగా వ్యవహరి స్తుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత దెవి తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం(యన్ ఎస్ ఎస్) ఆధ్వర్యములో జి ఇరవై దేశాల సమావేశాల చెన్నైలో మొదలై విజయవంతగ జరుగుతున్నా సందర్భముగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ స్వర్ణలతా దేవి కళాశాల విద్యార్థుల ర్యాలీని ప్రారంభిస్తూ జి ఇరవై దేశాల మధ్య వ్యా పార, వాణిజ్య సంబంధాలు, టెక్నాలజీ మార్పిడి,చేసుకోవడంలో అనేక నిర్ణయాలు జరిగా యన్నారు. కళాశాల యన్ ఎస్ ఎస్ అధికారిని శ్రీమతి ఏ కౌసల్య దేవి మాట్లాడుతూ జి ఇరవై దేశాలు ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తు అనే నినాదంతో జి ఇరవై దేశాలు తమలో తాము సహకరించుకుంటున్నారని. తెలిపారు. రాబోయి కాలంలో భారతదేశం ప్రపంచ దేశాలకు మార్గనిర్దేశకత్వం చేస్తుందన్నారు. కళాశాల అధ్యాపకులు ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ కే. బడే సాహెబ్, అధ్యాపక బృందం డాక్టర్ టీ సూర్యనారా యణ రెడ్డి, నాగతిమ్మయ్య, ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ వి.కోటేశ్వర రావు వ్యాయమ అధ్యాప కులు శ్రీమతి విజయకుమారి, హిందీ అధ్యాపకులు వాహిదా తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని సైకిల్ యాత్ర

విశాలాంధ్ర - చాగలమర్రి : రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి సుభిక్షంగా ఉండాలని కర్నూలు జిల్లా కోడుమూరు యువకులు చేపట్టిన తిరుమలకు సైకిల్ యాత్ర శనివారం చాగలమర్రికి చేరుకుంది. కోడుమూరుకు చెందిన హరికృష్ణ,రాము,లక్ష్మన్న,మధు,శంకర్,రాజేష్‌తో పాటు మరో 25మంది సైకిల్ యాత్ర ఈ నెల 16న కోడుమూరు నుంచి చేపట్టారు.సైకిల్ యాత్ర 18న తిరుమలకు చేరుకొని వెంకటేశ్వర స్వామి మొక్కు తీర్చుకొని తిరిగు ప్రయాణం చేపడుతామని వారు వివరించారు.

మహిళ దారుణ హత్య

విశాలాంధ్ర - నందికొట్కూర్ : నందికొట్కూరు పట్టణంలోని మారుతి నగర్ కాలనీలో నివాసం ఉంటున్న గుర్రం రాములమ్మను గొంతు కోసి దారుణంగా హత్య చేసిన ఘటన శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు గుర్రం రాములమ్మ భర్త గుర్రం బాలయ్య ఆమెకు ఇద్దరు కుమారులని తెలియజేశారు.ఇంట్లో ఒంటరిగా ఉన్న సమ యంలో రామలక్ష్మమ్మ దారుణ హత్యకు గురైనట్లు తెలిపారు. ఈ ఘటన తెలుసుకున్న నందికొట్కూరు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. దారుణ హత్యకు గల కారణాలు వివరాలు ఇంకా పూర్తిగా తెలియవలసి ఉంది.

పాపర్టీని అప్పగించిన జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారులు

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల బాలాజీ కాంప్లెక్స్‌లో ఉన్న చౌక్ మసీదు ప్రాపర్టీని ఎట్టకేలకు ముతవల్లిలకు జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధి కారులు అప్పగించారు. గత కొన్ని సంవత్సరాలుగా టిడిపి రాష్ట్ర మైనారిటీ అధ్యక్షులు ముస్తాక్ మౌలానా అహ్మద్ ఆధ్వర్యంలో ఉన్న మదరసాను జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సబిహా పర్వీన్ శనివారం మున్సిపల్, రెవెన్యూ, పోలీసు అధికారుల సమక్షంలో పంచనామా నిర్వహించి చౌక్ ముత వల్లీలైన ఇమ్రాన్, జావిద్ మియాలకు అప్పగించారు.ఆమె మాట్లాడు తూ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ స్పెషల్ ఆఫీసర్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సామూన్ ఆధ్వర్యంలో చౌక్ మసీదు యొక్క స్థలాన్ని పంచనామా నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మదరసాను సందర్శించడం జరిగిందని, మదరసాలో ఉన్న విద్యార్థులను ప్రస్తుత ముతవల్లి ఇమ్రాన్ నిర్వహిస్తామని అంగీకరించడంతో వారికి మదరసా పిల్లలను స్వాధీనపరచడం జరిగిందన్నారు.స్టేట్ వక్ఫ్ బోర్డ్ అసిస్టెంట్ కార్యదర్శి మొహమ్మద్ అలీ, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారులు మున్సిపల్ అసిస్టెంట్ సిటీ ప్లానర్, టౌన్ ప్లానింగ్ అధికారులు రాణమ్మ, రెవెన్యూ తదితర అధికారుల సమక్షంలో ఈ పంచనామాను నిర్వహించా రు. ఎటువంటి సంఘటన జరగకుండా నంద్యాల డిఎస్పి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యం లో సిఐలు రామకృష్ణ, ఇస్మాయిల్, ప్రభాకర్ రెడ్డి, ఎస్ఐ సుబ్బరామిరెడ్డి తదితర పోలీసులు భారీబందోబస్తు నిర్వహించారు.

వైసీపీ వైపు అహ్మద్ అలీఖాన్ చూపు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కర్నూలు నగరంలో మైనారిటీ నాయకుడు,మాజీ డీసీసీ అధ్యక్షులు అహ్మద్ అలీఖాన్ వైసీపీలో చేరే అవకాశం ఉన్నటు తెలుస్తుంది. కర్నూలు ఎమ్మెల్యేగా, ఎంపీగా 2014,2019లో పోటీ చేసిన అలీఖాన్, డీసీసీ అధ్యక్షులు 2022 మార్చి వరకు డీసీసీ అధ్యక్షునిగా పనిచేసి రాజీనామ చేసి రాజకీయాలకు దూరంగా ఉన్నారు. కొంత కాలం టీడీపీలో చేరతారనే పుకార్లు వచ్చిన అలీఖాన్‌కు అక్కడ సీటు గ్యారెంటీ లేకపోవడంతో ఆయన చూపు వైసీపీ వైపు మళ్లిందని ప్రచారం ఉంది. కర్నూలు ఎమ్మెల్యేగా ప్రస్తుతం మైనారిటీకి చెందిన హాఫీజ్‌ఖాన్ ఉన్నారు. రాబోయో ఎన్నిక ల్లో కర్నూలు సీటుపై పలువురు అభ్యర్థులు పోటీ పడుతున్నారు మాజీ ఎమ్మె ల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్‌తో పాటు రియలె స్టేట్ వ్యాపారం చేస్తున్న ఎమ్మిగ నూరుకు చెందిన ఒక మైనారిటీ నాయకుడు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో పాలు హాఫీజ్‌ఖాన్‌కు సీటు రాదనే ప్రచారం కూడా ఉండటంతో అహ్మద్ అలీఖాన్ వైసీపీలో చేరితో తనకు సీటు వస్తుందనే ఆలోచనలో కూడా ఉన్నట్లు తెలుస్తుంది.అలీఖాన్ మొదట టీడీపీ చేరతారని పెద్దఎత్తున పుకార్లు వచ్చాయి.కానీ టీడీపీ కర్నూలు బరిలో ఇప్పటికే టీజీ భరత్ తనదైన శైలిలో ప్రచారం ముమ్మరం చేయడంతో పాటు యువనేత లోకేష్ యువగళం పాదయాత్రలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించడం సీటు భరత్‌కు వస్తుందని పెద్ద ఎత్తున ప్రచారం జరగడంతో అలీఖాన్ చూపు వైసీపీ వైపు పడిందనే ప్రచారం జరుగుతుంది. 2024లో ఎన్నికలలో ఏదో ఒక పార్టీ నుండి బరిలో నిలవాలని అలీఖాన్ బావిస్తున్నారు. శనివారం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందని అనడం ఆయన వైసీపీ వైపు చూస్తున్నారనే అనుమా నాలకు తావిస్తుంది. ఏది ఏమైనా మరో 10రోజుల్లో అలీఖాన్ తన నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది.

98 జిఓ బాధితులకు ఉద్యోగాలు కల్పించాలి

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : నందికొట్కూరు నియోజకవర్గంలో గత అనేక సంవత్సరాల నుండి శ్రీశైలం నీటి మనకు బాధితులు 98జిఓ ద్వారా న్యాయమైన ఉద్యోగాలు ఇవ్వాలని చేస్తున్న పోరాటానికి సీపీఐ సంపూర్ణ మద్దతిస్తూ తక్షణమే వారికి ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించాలని, అదేవిధంగా జూపాడుబంగ్లా మండలంలోని మండ్లెం,తంగడంచ, భాస్కరపురం గ్రామ రైతులు చేస్తున్న రైతుల జలదీక్ష పోరాటానికి ప్రభుత్వం స్పందించి ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణాజలాలు అందించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి శనివారం లేఖ పంపించినట్లు సీపీఐ నందికొట్కూరు నాయకులు రమేష్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణానికై సర్వస్వం త్యాగం చేసిన నందికొట్కూరు నియోజవర్గ ప్రాంత ప్రజలకు ప్రభుత్వం న్యాయం చేయాలని ,98 జీవో బాధితులకు ఉద్యోగాలు ఇవ్వకుండా పోరాటాలు చేస్తే అక్రమ కేసులు పెట్టడం పోరాటాన్ని ఆపే ప్రయత్నం చేయడం తగదన్నారు. తక్షణమే వారి న్యాయమైన హక్కులు వారికి అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణమే నీటిపారుదల శాఖలో ఉద్యోగ అవ కాశాలు కల్పించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రైతాంగ శ్రేయస్సు కోసం త్యాగం చేసిన ఈ ప్రాంత రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా ఎత్తిపోతల ద్వారా జలదిక్ష రైతంగానికి సాగునిరు అందించాలని వారు లేఖలో కోరినట్లు రమేష్ తెలిపారు.

పండ్ల తోటలు రైతులకు లాభదాయకం

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : వ్యవసాయానికి అనుబంధంగా పండ్ల తోటలు సాగు చేస్తే రైతులకు ఆర్థికంగా లాభదాయ కంగా ఉంటుందని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్నారు. శనివారం మండలంలోని అల్లూరు గ్రామంలో పండ్ల తోటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఐదు ఎకరాలలోపు ఉన్న సన్న, చిన్నకారు రైతులు పండ్లతోటలు సాగు చేస్తే ప్రభుత్వం రూ.90 వేల నుండి రూ.1.10లక్షల వరకు మూడు సంవత్సరాల పాటు సాగు నిర్వహణ నిమిత్తం ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. మండలానికి 75 ఎకరాల్లో పండ్లతోటల సాగు చేసుకునేందుకు అనుమతి ఇవ్వగా ఇప్పటివరకు 20 మంది రైతులు సాగు చేసుకునేందుకు దరఖాస్తు చేసుకున్నారని ఏపీవో రవిప్రకాష్ తెలిపారు.

అగ్రవర్ణాలకు మాత్రమే ప్రభుత్వ స్థలం కేటాయిస్తారా ?

విశాలాంధ్ర - బనగానపల్లి : బనగానపల్లె పట్టణక్లాత్ అసోసియేషన్ సంఘానికి ఉచితంగా ఐదు సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించిన బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బన గానపల్లె పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ,ఓబిసి వెనుకబడిన సంఘాల వారికి ఎమ్మెల్యే ఇంతవరకు స్థలాలు కేటాయించక పోవడం ఆంతర్యం ఏమిటని నంద్యాల జిల్లా గిరిజన సమైక్య అధ్యక్షుడు కాలింగ పేర్కొన్నారు. మిగతా సంఘాల వారికి కూడా ఎమ్మెల్యే రామి రెడ్డి స్థలాలు కేటాయించి భూమి పూజ చేయగలరని కోరారు.

పలుకూరు గ్రామంలో 50మందికి అస్వస్థత

విశాలాంధ్ర - బనగానపల్లి : మండలంలోని పలుకూరు గ్రామంలో దాదాపుగా 50మంది గ్రామ ప్రజలు అస్వస్థకు గురైన సంఘటన శనివారం చొటు చేసుకుంది. పలుకుర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో బాధితులు చికిత్స పొందు తున్నారు. నీళ్ల ట్యాంక్‌లో కోతులు పడడం వల్ల ఆ నీరు త్రాగడంతో వాంతులు బేదులు సంభవించినట్లు గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. పలుకూరు ప్రాథమిక కేంద్రాన్ని వైఎస్ ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి గుండం శెషిరెడ్డి, డిపిఓ మంజులవాణి, మండల అభివృద్ధి అధికారి శివరామయ్య సందర్శించి ఆరోగ్య వివరాలను వైద్యులను అడిగి తెలుసుకుని తక్షణమే వారికి అన్ని రకాల వైద్య సదుపాయాలు అందజేయాలని డాక్టర్లకు సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శికి గుండం శేశిరెడ్డి తెలిపారు. గ్రామ ఈవో శ్రీనివాస్, సర్పంచ్ సుమలత, డాక్టర్లు లక్ష్మి, మధు, మౌనిక, శివ శంకర్, సూపర్వైజర్లు, స్టాఫ్ నర్స్, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎద్దుల పాపమ్మ జూనియర్ కళాశాలలో జగనన్న ఆణిముత్యాల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను శాసన సభ్యులు గంగుల బ్రిజేంద్రా రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమం ద్వారా ఆళ్లగడ్డ నియోజకవర్గ వ్యాప్తంగా 10వ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందించారు. మొదటి బహుమతి పవిత్ర(దొర్నిపాడు)573 మార్కులు, రెండవ బహుమతి తలసాని జ్యోతి 565, అల్లాడి నందిని 565 మార్కులు,మూడవ బహుమతి సోని 563 మార్కులు, అల్లాబకష్ 563 మార్కులు.. సాధించారు. అలాగే ఇంటర్ నందు మంచి మార్కులు సాధించిన త్రివేణి బైపీసీ 958 మార్కులు, బాలకృష్ణ హెచ్ఈసి 575 మార్కులు,ప్రవీణ్ సిఈసి 927 మార్కులు, యమున ఎంపీసీ 953 మార్కులు సాధించారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది ఇంత మంచి మార్కులు సాధించేందుకు కృషి చేసిన అధ్యాపకులకు ఎమ్మెల్యే గంగుల నాని చేతులమీదుగా సన్మానం జరిగింది. అలాగే విద్యార్థిని, విద్యార్థులకు నగదు బహుమతి ప్రధానం, ప్రశంశా పత్రాలతో సన్మానించడం జరిగింది.అనంతరం హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు గజ్జల రాఘవేంద్ర రెడ్డి , వసీం ,అమర్నాథ్ రెడ్డి, ఎంపీడీవో మహబూబ్ ఖాన్, ఎంఈఓలు శోభా వివేకావతి, అనురాధ, మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, ఆదివారం 18, జూన్ 2023

లబ్ధిదారులకు గృహాలు పంపిణీ చేయాలని సంతకాల సేకరణ

విశాలాంధ్ర - కర్నూలు : ఇందిరమ్మ, టిడ్కో గృహాల సాధన సమితి ఆధ్వర్యంలో కామ్రేడ్ పూలసుబ్బయ్య నగర్‌లో ఇందిరమ్మ,టిడ్కో గృహాలకు మౌలిక సదుపాయాలు కల్పించి తక్షణమే లబ్ధిదారులకు ఇవ్వాలని ఇందిరమ్మ, టిడ్కో గృహాల సాధన సమితి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.శాఖా కార్యదర్శి సి.కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ,టిడ్కో గృహాల సాధన సమితి కన్వీనర్ కె.జగన్నాథం,సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి ,నగర సహాయ కార్యదర్శి సి.మహేష్ మాట్లాడుతూ ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులను ప్రభుత్వం ఇబ్బందికి గురి చేయడమే కాకుండా అక్కడ ఉండే గృహాలకు కనీస సౌకర్యాలు అయిన రోడ్లు,డ్రైనేజీ,రవాణా, కరెంటు,మంచి నీటి సౌకర్యాలు కల్పించకపోగా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ ఉందని వారు విమర్శించారు. అలాగే టిడ్కో గృహాలు 2014 వ సంవత్సరంలో టీడీపీ హయాంలో మొదలుపెట్టి ఇప్పటివరకు కూడా పూర్తయిన ఇండ్లను లబ్ధిదారులకు ఇవ్వకుండా వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాళ్ల పార్టీకి సంబంధించిన కలర్లు వేస్తూ,తాత్సారం చేస్తూ అక్కడ కరెంటు, నీళ్ళ వసతి గాని రోడ్ల సౌకర్యం గాని కనీస సౌకర్యాలు కల్పించకుండా పూర్తయిన వాటిని కూడా లబ్ధిదారు లకు ఇవ్వకుండా ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తూ ఉందో అర్థం కావడం లేద న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇందిరమ్మ, టిడ్కో గృహాలు పూర్తయిన వాటిని కనీస సౌకర్యాలు కల్పించి లబ్ధిదారులకు ఇవ్వాలనివారన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి లబ్ధిదారులకు ఇవ్వాలని ఇందిరమ్మ, టిడ్కో గృహాల సాధన సమితి ఆధ్వర్యంలో లబ్ధి దారులకు ఇచ్చేంతవరకు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వారు హెచ్చరిం చారు. శాఖ నాయకులు జయరాములు,మల్లికార్జున, శంకరయ్య,హైమావతి, లక్ష్మి,హను మంతు,వసంత పాల్గొన్నారు.

వైద్యశాలలో వివిధ బ్లాక్‌ల పరిశీలన

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల : కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోనీ ఆరోగ్యశ్రీ మెయిన్ బ్లాక్ , డైట్ విభాగాలను ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ శనివారం ఉదయం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ముఖ్యంగా పేషెంట్లకు అందుతున్న భోజన వసతుల, ఆహార వస్తువులను గురించి పరిశీలించి అక్కడున్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.వివిధ వార్డులలో పడి ఉన్న చెత్తచెదారాన్ని చూసి శానిటేషన్ సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. మరొకసారి ఇది రిపీట్ అయితే శానిటేషన్ సిబ్బందిపై చర్యలు తీసుకోక తప్పదని ఘాటుగా హెచ్చరించారు.హాస్పిటల్లోని వివిధ బ్లాక్‌లను ప్రతిరోజు పరిశుభ్రంగా పర్యవేక్షణ నిర్వహించాలని హెల్త్ ఇన్స్పెక్టర్లకు సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో సిఎస్ఆర్ ఎమ్‌ఓ వెంకటేశ్వర రావు, హెల్త్ ఇన్స్పెక్టర్లు గోవిందు, కృష్ణమూర్తి, నర్సింగ్ సిబ్బంది శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : ఈనెల 20,21 తేదీలలో పత్తికొండలో జరిగే రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప, కార్య వర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ పిలుపునిచ్చారు.శనివారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని సీపీఐ కార్యాలయంలో నియోజకవర్గ సీపీఐ నాయకుల సమావేశం మండల కార్యదర్శి వీరేష్ ఆధ్వర్యంలో, సహాయ కార్యదర్శి కుమ్మరి చంద్ర అధ్యక్షతన జరిగింది. వారు మాట్లాడుతూ రాజకీయ శిక్షణా తరగతులను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ప్రారంభిస్తారని తెలిపారు. రాజకీయ శిక్షణా తరగతుల్లో పలు సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెరిగి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందన్నారు. పెంచిన విద్యు త్ చార్జీలు వెంటనే తగ్గించాలని, ఆర్డీఎస్ ప్రాజెక్టు పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. రాజకీయ శిక్షణా తరగతుల్లో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రైతు సంఘం తాలూకా కార్యదర్శి ఆంజనేయ, మంత్రాలయం మండల కార్యదర్శి లక్ష్మణ్ నాయక్, పంపాపతి, నాయకులు తిక్కన్న, డోలు హనుమంతు, సర్దార్ పటేల్, హయత్ పటేల్, ఇస్మాయిల్, రామాంజనేయులు, వీరేష్ పాల్గొన్నారు.

రైతుకు ఆర్థిక సహాయం

మంత్రాలయం - మంత్రాలయం : మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన సుంకేశ్వరి ముక్కరన్న కు సంబంధించిన గడ్డి వాములు గత వారం రోజుల క్రితం ఈదురు గాలులకు విద్యుత్ తీగలు తెగి పడి మంటలు చెలరేగి గడ్డి వాములు దగ్ధమైన విషయం అందరికీ తెలిసిందే. ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి బాధిత రైతుకు రూ 20 వేల రూపాయల నగదును శనివారం ఎమ్మిగనూరు పట్టణంలోని భీమా నిలయంలో గ్రామ నాయకులతో కలిసి అందజేశారు.మాజీ వైస్ ఎంపీపీ వెంకోబా నాయకులు రోగప్ప, రవి రెడ్డి, బొజ్జప్ప, నారాయణ, డీలర్ బొజ్జప్ప, వీరన్న గౌడ్, నరసప్ప తదితరులు ఉన్నారు.

18న జూనియర్ బాస్కెట్ బాల్ ఎంపిక

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : స్థానిక కర్నూల్ నగరంలోని బి. క్యాంపు క్రీడా మైదానంలోని కర్నూల్ ఉమ్మడి జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ బాల బాలికల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి భాను ప్రసాద్ తెలిపారు ఆసక్తి గల క్రీడాకారులు జనన ధ్రువపత్రంతో ఎంపికలకు హాజరు కావాలని తెలిపారు. 1-1-2005 లోపు జన్మించిన వారు అర్హులని తెలిపారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన

విశాలాంధ్ర - కోసిగి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో గ్రామాల అభివృద్ధి కోసం పెద్ద పీట వేయడం జరిగిందని, అందులో భాగంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజల అభ్యర్థన మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ నుండి రిజిస్టర్ కార్యలయం వరకు దాదాపు 7లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు మండల ఇంచార్జీ మురళీమోహన్ రెడ్డి పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనులను పూజ చేసి ప్రారంభించారు. గ్రామ అభివృద్దే వైసిపి ప్రభుత్వ ధ్యేయమన్నారు.ఈకార్యక్రమంలో మండల ఇంజనీర్ యుగంధర్ రెడ్డి,యంపీపీ ఈరన్న,మహాంతేష్ స్వామి, నాడిగేని.నాగరాజు, మాణిక్ రాజు,మంగమ్మ, బుళ్ళి నర సింహులు జంపాపురం బసిరెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ భాస్కర్, కాంట్రాక్ట్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జీవితంలో యోగ సాధన తప్పనిసరి చేసుకోవాలి

విశాలాంధ్ర - కర్నూలు : విద్యార్థులు దినచర్యలో భాగంగా యోగ సాధనను అంతర్భాగం చేసుకున్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని జాతీయ యోగ సంఘం సభ్యులు శ్రీధర్ రెడ్డి,రాష్ట్ర యోగ సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి లు అన్నారు.శనివారం యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో నగరంలోని అవుట్డోర్ స్టేడియంలో నిర్వహించిన కర్నూల్ మరియు నంద్యాల జిల్లా స్థాయి యోగ పోటీలను వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో యోగ సాధనకు మంచి ప్రాముఖ్యత ఉందని అన్నారు. ప్రపంచ దేశాలకు యోగ విద్యను ఆరోగ్య సంజీవినిల అందించిన ఘనత భారతదేశానికి దక్కుతుందన్నారు. లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా జిల్లా నుంచి సుమారు 100మంది పైగా జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయిలో పాల్గొని పతకాలు సాధించడం గర్వకారణం అన్నారు. రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి, జిల్లా ఒలంపిక్ సంఘం కార్యదర్శి శ్రీనివాసులు,జిల్లా యోగ సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ ముంతాజ్ బేగం,బ్రహ్మానం దరెడ్డి, జిల్లా యోగ సంఘం ప్రతినిధులు సునీల్ కుమార్,కేశవ, సాయి,ఈశ్వర్ నాయుడు, సురేష్, శశిధర్,ప్రసన్న, లాలన ప్రియలు పాల్గన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా 150 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు.

కౌతాళం కేజీబీవీ ప్రిన్సిపాల్‌గా పుష్పలత

విశాలాంధ్ర - కౌతాళం : కౌతాళం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్‌గా శనివారం పుష్పలత బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా కోసిగిలో పనిచేస్తున్న పుష్పలత కౌతాళంకు బదిలీ అయ్యారు పై అధికారుల బదిలీ ఉత్తర్వులను ఆదేశాల మేరకు ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఆమె మాట్లాడుతూ బాలికల క్రమశిక్షణ విద్యాభివృద్ధి కృషి చేస్తానని మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించడంతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తామన్నారు బాలికల విద్యాభివృద్ధి కొరకు ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ పథకాలను ఉన్నారు సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు నందన లక్ష్మి, పి ఈ టి లక్ష్మి పాల్గొన్నారు.

ప్రజల కోసం తిరిగి రాజకీయాల్లోకి వస్తా..

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కర్నూలు నియోజకవర్గం ప్రజలకు సేవ చేయడానికి తిరిగి తాను రాజకీయా ల్లోకి వస్తున్నానని అహ్మద్అలీఖాన్ అన్నారు. శనివారం సూరజ్ గ్రాండ్ హోటల్‌లో ఆయన పాత్రికేయుల సమా వేశం నిర్వహించారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం కులాల మధ్య, మతాల మధ్య చిచ్చుపెట్టి గందరగోళ పరిస్థితులు సృష్టిస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం కూడా బీజేపీతో అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. తాను 2014 నుండి 2022 వరకు కాంగ్రెస్‌లో ఉన్నానని, 2014 ఎన్నికలలో కర్నూలు కాంగ్రెష్ అభ్యర్థిగా పోటీ చేశానని, 2019లో కర్నూలు ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచానన్నారు. ఆ తరువాత వ్యక్తి గత కారణాల వలన డీసీసీ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి రాజకీయాలకు దూరంగా ఉన్నానని తెలిపారు.అయినా ప్రజలకు అందు బాటులో ఉంటూ తన సేవా కార్యాక్రమాలు నిర్వహిస్తూనే ఉన్నానని తెలిపారు. 2024 ఎన్నికలు సమీపిస్తుం డటంతో తాను తిరిగి రాజకీయాల్లో క్రియాశీలకంగా పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. అయితే ఏపార్టీలో చేరేది త్వరలోనే నిర్ణయించి తెలియచేస్తానన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ప్రజలకు మంచి పాలన అందిస్తుందని ఆయన కితాబిచ్చారు.గత ఏడాది నుండి రాష్ట్రంలో అధికార, ప్రతిపక్షపార్టీల వైఖరిపై తాను క్షున్నంగా పరిశీలించానన్నారు. బీజేపీ మతాన్ని రెచ్చకొట్టి పబ్బం గడుపుకుంటుందన్నారు. మణిపూర్‌లో విధ్వంసం వల్ల కొన్ని వందల మంది మృతి చెందారని అక్కడి ప్రజలు కరెంటు,నీరు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షులు బండి సంజయ్ తాము తెలంగాణాలో అధికారంలోకి వస్తే మసీదులను పడగొడతామని అనడం దారుణమన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకూడా మైనారిటీలకు అన్యాయం చేస్తుందన్నారు.రాష్ట్రంలో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని,వైసీపీ పాలనలో బీసీ, ఎస్సీలు, ఎస్టీ, మైనారిటీలు ఆనందంగా ఉన్నారని తెలిపారు. ప్రజలు జగన్ వైపు ఉన్నారని తెలిపారు. తన అనుచరులతో, శ్రేయోభిలాషులతో మాట్లాడి ఏపార్టీలో చేరేది నిర్ణయిస్తామన్నారు.

సహకార పరపతి సంఘాలలో పారదర్శకత ఉండాలి

విశాలాంధ్ర - కర్నూలు : జిల్లాలో వ్యవసాయ పరపతి సంఘాలలో కంప్యూటరీ కరణ తీసుకురావా లని, సహకార రంగంలో రెండంచల పద్ధతి రావాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.జగన్నాథం అన్నారు. శనివారం కేంద్ర సహకార బ్యాంకు సీఈవో రామాంజనేయులుకి ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో మెమోరాండం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 2200పరపతి సంఘాలు ఉన్నాయని అన్నారు. కంప్యూటరీ కరణ లేనందున రైతులు, సీఈవోలు చాలా ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని అన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 99వ్యవసాయ సహకార పరపతి సంఘాలు ఉన్నవి. ఇవి సక్రమంగానే రైతులకు కొంతవరకు ఉపయోగపడుతున్నాయి. గత కొద్ది సంవత్సరాలుగా కంప్యూటరికరణ, డిజిటల్ సేవలు అందు బాటులోకి వచ్చాయి. పరపతి సంఘాలలో కంప్యూటర్‌రీకరణ లేదన్నారు..రైతులు అప్పు తీసుకున్నా, తిరిగి అసలు వడ్డీ దశలవారీగా చెల్లించినా వ్యవహారాలన్నీ పుస్తకాలలో నమోదు చేసు న్నారు కాని.చెల్లించిన డబ్బులకు కాగితం పైన రసీదులు ఇస్తున్నారన్నారు. కంప్యూటర్ బిల్లులు రావడం లేదని, సెల్ ఫోన్ కు మెసేజ్ రావడం లేదన్నారు.ఇది అనేక అనుమానాలకు, అనవసర అపార్థాలకు దారితీ స్తుంది.మారిన కాల పరిస్థితిలకు అనుగుణంగా కంప్యూటర్ పి.ఎ.సి.ఎస్‌లో జరగాలన్నారు. సీఈఓ మాట్లాడుతూ రాష్ట్రంలో 2200పరపతి సంఘాలలో 2023-2024లో కంప్యూటర్లు ఏర్పాటు చేస్తున్నా మని అన్నారు. ఇప్పటికే సిబ్బందికి శిక్షణ ఇచ్చామని త్వరలో ఉమ్మడి జిల్లాలోని 99పరపతి సంఘాలలో కంప్యూటర్లు ఏర్పాటు చేసి ఆధు నీకరణ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి సి.మహేష్, మల్లికార్జున పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల పేరుతో దోచుకుంటున్న ప్రభుత్వం

విశాలాంధ్ర - దేవనకొండ : రాష్ట్రంలో విద్యుత్ చార్జీల పేరుతో ప్రజలను ప్రభుత్వం దోచుకుంటుందని లోక్‌సత్తా పార్టీ ఆలూరు నియోజకవర్గం ఇన్చార్జ్ రామదాసుగౌడ్ అన్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ రఘు రామిరెడ్డి కి విద్యుత్అధిక చార్జీలనుండి కాపాడాలని విన్నతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రామదాసు గౌడ్ మాట్లాడుతూ ఒక్కే సారి ట్రూఆప్,రెండు సర్దుబాటు చార్జీల పేరుతో వినియోగదారుల నిలువ దోపిడీ చేశారని,నిప్పులు చెరుగుతున్న సూర్యుడి ప్రతాపంతో ప్రజలు అల్లాడిపోతుంటే ప్రభుత్వం వేస్తున్న కరెంటు బిల్లులకి ప్రజలు విలవిల్లాడిపోతున్నారని ట్రూ ఆఫ్,ఇంధన సర్దుబాటు విద్యుత్ సుంకం కస్టమర్ చార్జీల పేరుతో ప్రభుత్వం ఏటా సుమారు రూ.11. 270 కోట్ల రూపాయలు అదనంగా వసూలు చేస్తుందని, స్లాబులు సర్దుబాటు పేరుతో 21-23 ఆర్థిక సంవత్సరాలకి రూ.3 వేల కోట్లరూపాయలు ఇంధన సర్దుబాటు పేరుతో చార్జీల మోత తగదన్నారు. రాష్ట్రంలోని విద్యుత్ వినియోగదారుల నుండి రూ. 250 కోట్లు అదనపు భారం పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం పేదలకు పథకాలు గోరంత ఇస్తునే విద్యుత్ ,తదితర బిల్లులతో మరోవైపు కొండంత దొంచుకో వడం జరుగుతుందని అవేధన వ్యక్తం చేశారు. ఆదోని డివిజన్ కన్వీనర్ శేఖర్, మండల ఉపాధ్యక్షులు చంద్రబాబు నాయుడు,దళాలి. శ్రీనివాసులు నాయుడు, యువరాజు, గుర్రం. కిషోర్, రామాంజనేయులు ,ఉసేని, రవికుమార్, తదితరులు ఉన్నారు.

విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలి

విశాలాంధ్ర - బ్యూరో కర్నూలు : విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని జిల్లా కలెక్టర్ డా జి.సృజన ఆకాంక్షించారు. శనివారం సునయన ఆడిటోరియంలో జగనన్న ఆణిముత్యాలు అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు కర్నూలు పార్లమెంటు సభ్యులు డాక్టరు సంజీవ్ కుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన ,జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, కర్నూల్ నగర మేయర్ బివై రామయ్య, కర్నూల్ నగర కమిషనర్ భార్గవ తేజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి మార్కులతో ఉన్నత చదువులకు వెళ్తున్న విద్యార్థులను సన్మానించి వారి కష్టాన్ని, కృషిని కింది తరగతి విద్యార్థులకు తెలియజేస్తే వారు కూడా మోటివేట్ అవుతారని, వారికి ప్రోత్సాహకంగా ఉంటుందని జగనన్న ఆణిముత్యాలు ద్వారా కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమం కింద జిల్లాలో మొదటి మూడు స్థానాలు పొందిన 26 మంది పదవ తరగతి విద్యార్థులకు, 18 మంది ఇంటర్ విద్యార్థులకు పురస్కారాలు ఇవ్వడం జరిగిందన్నారు.నిరుపేద పిల్లలు కూడా ఉన్నత విద్య అభ్యసించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం విద్యా రంగంలో అనేక మార్పులు తీసుకు వచ్చిందన్నారు. నాడు - నేడు కింద పాఠశాలలను అభివృద్ధి చేయడం జరుగుతుందని, అమ్మ ఒడి, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా కానుక, జగనన్న విద్యా దీవెన తదితర పథకాలను అమలు చేస్తోందన్నారు. జిల్లాలో నిరక్షరాస్యత పారద్రోలాలని సూచించారు. 10 వతరగతి విద్యార్థలకు నగదు పురస్కారంతో పాటు మెరిట్ సర్టిఫికెట్, మెడల్ తో సత్కరించారు. ఇంటర్మీడియట్లో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు 50,000 రూపాయలు, రెండో స్థానంలో నిలిచిన వారికి 30,000 రూపా యలు, మూడో స్థానంలో నిలిచిన వారికి 10,000 రూపాయల పారితో షికం అందించడం జరిగింది. నగదు పురస్కారంతో పాటు మెరిట్ సర్టిఫికెట్, మెడల్, మెమెంటోతో సత్కరించారు.పదవ తరగతికి సంబంధించి జిల్లా స్థాయిలో 26 మంది విద్యార్థులకు, ఇంటర్ కి సంబంధించి 18 మంది విద్యార్థులకు నగదు పురస్కారంతో పాటు మెరిట్ సర్టిఫికెట్, మెడల్, మెమెంటోతో సత్కరించారు. ఇంటర్లో గ్రూపుల వారిగా ఉత్తమ ప్రతిభ చూపిన వారికి నగ దు పురస్కారంతో పాటు మెరిట్ సర్టిఫికెట్, మెడల్, మెమెంటో అందించారు. విద్యార్థులకు మొత్తం 16లక్షల78వేల రూపాయల నగదు పురస్కారానికి సంబంధించిన మెగా చెక్ అందించారు. జిల్లా విద్యాశాఖ అధికారి రంగారెడ్డి, సర్వ శిక్ష అభియాన్ పిఓ వేణుగోపాల్ వివిధ పాఠశాలల హెడ్మాస్టర్లు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధి పొందే విధంగా చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర - సి.బెళగల్ : రైతు భరోసా కేంద్రాల్లో పని చేసే గ్రామ వ్యవసాయ సహాయకులు అర్హత కలిగి నటువంటి రైతులకు లబ్ధి చేకూరే విధంగా చర్య లు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలో ని పోలకల్ గ్రామంలో వ్యవసాయ సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఆ సమావేశంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వ్యవసాయ సహాయకులు ఖరీఫ్ సీజన్లో రైతులకు నిత్యం అందుబాటులో ఉండి సస్యరక్షణ పద్ధతులపై ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేయాలని ఆయన అన్నారు. అదేవిధంగా రైతు భరోసా కేంద్రాలలో ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు. అదేవిధంగా పిఎం కిసాన్, డెత్ కేసెస్ మరియు ఎలిజబుల్ ఫార్మర్స్ ను గుర్తించి వారికి లబ్ధి పొందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. వ్యవసాయ అధికారులతో పాటు వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్సిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ఈ ఏడాది ఎస్ఎస్సిలో ప్రతిభ కనబరిచిన వాల్మీకి విద్యార్థులకు ప్రభుత్వ వాల్మీకి ఉపాధ్యాయులు సమక్షంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయుడు వాల్మీకి రమేష్ నాయుడు తెలిపారు. శనివారం వాగ్దేవి పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈనెల 18న ఉదయం గం,,10లకు మందగిరి పంచాయతీ కార్యాలయం దగ్గర వాగ్దేవి పాఠశాలలో సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రతిభ కనబరిచిన వాల్మీకి విద్యార్థులు,తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు, ఉద్యోగులు హాజరు కావాలని కోరారు.

జిల్లా టాపర్‌గా నిలిచిన కోడుమూరు ఆణిముత్యం

విశాలాంధ్ర - కోడుమూరు : నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు పట్టణానికి చెందిన బోయ సుష్మ జిల్లాలోని ఎపిఆర్జెసి బనవాసి కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతూ ఇటీవల వెలువడిన పరీక్షల ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో 984/1000 సాధించి,ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా టాపర్ గా నిలిచింది. శనివారం జిల్లా కలెక్టర్ డా.సృజన ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలోని సునయన ఆడిటోరియం హాలులో జగనన్న ఆణిముత్యాలు జిల్లాస్థాయి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదవ తరగతి, ఇంటర్మీడియట్ లలో ఉత్తమ ఫలితాలు పొందిన విద్యార్థిని-విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు అనే పురస్కారం తోపాటు నగదు బహుమతి అందజేశారు.ఈ కార్యక్రమంలో కోడుమూరు పట్టణానికి చెందిన భాగ్యమ్మ, పురుషోత్తం నాయుడు దంపతుల కుమార్తె సుష్మ జిల్లా టాపర్ గా ఎంపికై కలెక్టర్ తోపాటు ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లాపరిషత్ చైర్మన్ పాపిరెడ్డి,నగర మేయర్ బివై రామయ్య,నగర కమిషనర్ భార్గవతేజ తదితరుల చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతి రూ. 50వేలు నగదును బహుమతిగా అందుకున్నారు.కాగా ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు కోడుమూరు లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యను అభ్యసించి, ఏపీఆర్జేసీ బనవాసి కళాశాలలో ఇంటర్ వరకు చదివి జిల్లా టాపర్ గా నిలిచి కోడుమూరు ఆణిముత్యముగా పేరు సంపాదించిన సుష్మను అమ్మాయి బంధువులు,స్నేహితులు తదితరులు అభినందించారు.

పాఠశాల యాజమాన్యంపై కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర - కోసిగి : మండలంలో ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేటు పాఠశాలల యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రాలయం ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షులు వీరేష్ డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ కార్యాలయం ముందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ మండలంలో ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల అధిక డబ్బులు వసూలు చేస్తూ, ఫిట్నెస్ లేని వాహనాలు నడుపుతున్నారని అటువంటి వాహనాలపై అధికారులు సీజ్ చేయాల న్నారు. బస్సులలో సీట్లు లేకుండా సరే ఎక్కువ సంఖ్యలో పిల్లలను ఎక్కించుకొని నడుపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఫిట్నెస్ లేని స్కూల్ బస్సును గుర్తించి ఆర్టీవో అధికారి ఫైను వేయడం పై వారు హర్షం వ్యక్తం చేశారు. పూర్తి స్థాయిలో తనిఖీలు చేసి కేసులు నమోదు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు పురుషోత్తం,మల్లికార్జున, మల్లీ,రాము హనుమంతు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రక్షిత మంచినీరు అందించడమే లక్ష్యం

విశాలాంధ్ర- పెద్దకడబూరు : గ్రామీణ ప్రాంత ప్రజలకు రక్షిత మంచినీరు అందించడమే లక్ష్యమని ఆర్డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శనివారం పెద్దకడబూరులోని నాగిరెడ్డి చెరువు,రామలింగేశ్వరస్వామి చెరువులలో ఉన్న ఎస్ఎస్ ట్యాంకుల వద్ద ఫిల్టర్ బెడ్ల మరమ్మతుల పనులను ఏఈ సాయికుమార్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఎస్ఎస్ ట్యాంకుల వద్ద ఫిల్టర్ బెడ్లను జెడ్పీటీసీ నిధులు 2లక్షల వ్యయంతో మరమ్మతులు చేస్తున్నామన్నారు. అలాగే నౌలేకల్ లో లక్ష రూపాయల, పెద్దకడబూరులోని లక్ష్మీపేట, ఎస్సీ కాలనీల్లో లక్ష రూపాయల చొప్పున జెడ్పీటీసీ నిధు లతో పైపులైన్ నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ నాయకులు రవిచంద్రారెడ్డి, సత్యనారాయణ గౌడ్, విజయ్ కుమార్, నర్సింగప్ప పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

విశాలాంధ్ర - ఆలూరు : దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం

పెద్దపీట వేసిందని కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శనివారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో విభిన్న ప్రతిభావంతుల వృద్ధుల సహాయ సంస్థ ఛైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్ ఆధ్వర్యంలో ఐదు మంది దివ్యాంగులకు ఉచితం గా మంత్రి చేతుల మీదుగా స్కూటీలను అందజేశారు. ఈ సందర్భ ంగా మంత్రి జయరాం మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం దివ్యాంగుల కోసం విశేష కృషి చేస్తోందని, వారి కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని, దివ్యాంగులకు పూర్తిస్థాయిలో అండగా ఉన్నది జగనన్న ప్రభుత్వమేనన్నారు.కుంకునూరు గ్రామానికి చెందిన దివ్యాంగుడు ఆనంద్, మొలకవల్లి గ్రామానికి చెందిన రాము, వీరేష్, హొళగుం దకు చెందిన లింగప్ప, ఆస్పరికి చెందిన వెంకటలక్ష్మి లకు మోటర్ ట్రై సైకిళ్లనుపంపిణీ చేశారు.మంత్రి సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి, మాజీ జడ్పీటీసీ రాంభీనాయుడు, నాయకులు పాల్గొన్నారు.

జై భీమ్ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మంత్రాలయం నియోజకవర్గం జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి సంగటి యోహాను మాదిగ ఆధ్వర్యంలో శనివారం పెద్దకడబూరులో ప్రైవేట్ స్కూల్ ఆవరణం నందు సమావేశం నిర్వహించారు. ఉద్యమానికి రంకలేస్తున్న యువతరంలో నుంచి జై భీమ్ ఎమ్మార్పీఎస్ పెద్దకడబూరు మండల కమిటీని ఎన్ను కున్నారు. మండల అధ్యక్షుడుగా ఎం.ఆదాము, జై భీమ్ ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జిగా ఎం.రవికుమార్, మండలం ఉపాధ్యక్షులుగా ఎం. బుజ్జప్ప, మండల ప్రధాన కార్యదర్శిగా దుబ్బన్న అలియాస్ కుమార్, మండల కార్యదర్శిగా బజారప్ప, మండల కోశాధికారి సన్నక్కి రాజు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా పవన్, మండల కమిటీ సభ్యులుగా ఆదాము, అనోకు, ఈరన్న, అనీల్ సామెతలు, సీయోను, నవీనుకుమార్, ఆనందరాజు, రాజు, గందా లం భాస్కర్, ఎంరాజు,ఎంమికాయేలుమాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ముఖ్య అతిథులుగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ హాజరయ్యారు.

నిర్మాణం పనులను వేగవంతం చేస్తాం

విశాలాంధ్ర - హొళగుంద : మండల ఇన్చార్జ్ నూతన ఎండిఓగా ఈ రాధ శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. నూతన ఇంచార్జ్ ఎండిఓకు సిబ్బంది రవీంద్రబాబు, కార్యదర్శులు రంగస్వామి, నాగశేషు, మర్యాద పూర్వకంగా కలిశారు .నూతన ఇంచార్జ్ ఎండిఓకు వందవాగలీ ఎంపీటీసీ,గిరిజమ్మ భర్త వైకాపా నాయకుడు లక్ష్మికాంత్ రెడ్డి, గ్రామ పెద్దలు గాదె లింగారెడ్డి ,క్రిష్టప్ప పూలమా లలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఇన్చార్జి ఎండిఓగా పదవి బాధ్యతలు చేపట్టిన ఈ రాధా మాట్లాడుతూ ఆస్పరి మండలం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్గా హొళగుండకు బదిలీపై వచ్చి ఇంచార్జ్ ఎండిఓగా పదవి బాధ్యతలు చేపట్టానని అన్నారు. ఇంగళదహాలు జగనన్న కాలిని పరిశీలించానని పనులు వేగవంతానికి చర్యలు తీసుకోవాలంటూ అధికారులకు ఆదేశించానని స్పష్టం చేశారు.